ప్రజాశక్తి

సోమవారం 11 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడ కోర్టుల వద్ద పోలీసు బందోబస్తు

టిడిపిలో అలజడి

- చంద్రబాబు అరెస్టుతో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల వ్యాప్తంగా నిరసనలు, దీక్షలు... 144 సెక్షన్
- పలువురు నేతల గృహ నిర్బంధం
- విజయవాడ కోర్టుల వద్ద హైఅలర్ట్
- గంపలగూడెంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టుతో టిడిపిలో అలజడి మొదలైంది. ఆ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం నాయకులు, కార్యకర్తలు నిరసనలకు దిగారు. నిరాహార దీక్షలు చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం తీర్పు వచ్చే వరకు విజయవాడ కోర్టుల వద్ద పోలీసులు హైఅలర్ట్ ప్రకటించి భారీ బందోబస్తు నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా కోర్టు వద్దకు చేరుకొని స్వయంగా శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పలువురు టిడిపి నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల వ్యాప్తంగా ప్రతి మండలంలో 144 సెక్షన్ విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ గంపలగూడెంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

... వార్తలు లోపలి పేజీల్లో



ఎసిబి కోర్టులో చంద్రబాబు



బందరు ధర్నాచౌక్‌లో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

హామీల అమలుకు 'వేడుకోలు'

సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ సిహెచ్ఎన్ దేవేంద్రరావు హెచ్చరించారు. సమగ్ర శిక్షా, కెజిబివిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బందరు కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో 'వేడుకోలు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాదయాత్రలో సమగ్ర శిక్షా కేజీబీవీలలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీనిచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా నేటికీ హామీలు అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేసి, వేతనాలు పెంచి 15 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకసార్లు నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పెద్దలకు, మంత్రులకు, అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేదన్నారు. అందువలన సమగ్ర శిక్షాలో (మిగతా 6లో)

'ఈ-ఫామ్ మార్కెటింగ్'తో సత్వర సేవలు

- రైతు బజార్లలో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు
- ఎన్‌టిఆర్ జిల్లా మార్కెటింగ్ ఏడి మంగమ్మ



ప్రజాశక్తి-విజయవాడ

అధిక ధరలకు కూరగాయలను విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై చర్యలు తప్పవని ఎన్‌టిఆర్ జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఏడి మంగమ్మ హెచ్చరించారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ వినియోగదారులకు, కొనుగోలు దారులకు సత్వరమైన మార్కెటింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 'ఈ-ఫామ్ మార్కెటింగ్" విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మార్కెటింగ్ వ్యవస్థ, దాని నిర్వహణ, కార్యకలాపాలపై ఏడి 'ప్రజాశక్తి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.



ప్రశ్న: అధిక ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

రైతు బజార్లలో కూరగాయలు, ఇతర సరుకులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవు. ఎవరికైతే గుర్తింపు కార్డులు కలిగి ఉంటారో అటువంటి వారు మాత్రమే రైతు బజార్‌లో సరుకును అమ్ముకునే వీలుంది. ధరల పట్టిక కూడా ఉదయాన్నే సంబంధిత సిబ్బంది నమోదు చేయాలి. నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతు బజార్లు సక్రమంగా నడిచేటట్లు తనతో పాటు ఎస్టేట్ ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.

ప్రశ్న: ఈ-ఫామ్ మార్కెటింగ్ వ్యవస్థపై వివరించగలరు?

మార్కెటింగ్ వ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులకనుగుణంగా నూతన టెక్నాలజీని అనుసంధానం చేసి వ్యవసాయ పంటలు, వాటి ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోలు త్వరగా జరగడానికి ఈ-ఫామ్ మార్కెటింగ్ వ్యవస్థను అమలు చేయడం జరుగుతుంది. ఇప్పటికే ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. మార్కెటింగ్ వ్యవస్థలో పలు మార్పులు (మిగతా 6లో)

ముందుకు సాగని జలజీవన్



- రూ.702.70 కోట్లతో అంచనాలు
- బిల్లుల చెల్లింపులో జాప్యం
- రెండు విడతల్లో 1,635 పనులకు ఆమోదం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామీణ ప్రాంతంలోని ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పనుల్లో కొన్ని టెండర్ల దశ దాటలేదు. పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు విడుదలవ్వక మిగిలిన పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడంలేదని తెలుస్తోంది.

ఆరేళ్లుగా ఇదే తీరు

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2017-18లోనే ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రూపొందించారు. 2019లో వైసిపి అధికారంలోకి ఇచ్చిన తర్వాత ఈ అంచనాలను మరింత పెంచింది. తాగునీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారీ అంచనాలతో ప్రాజెక్టు ప్రణాళికలు రూపొందించింది. ఆ తర్వాత మరోసారి సవరించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మరో 50 శాతం నిధులను సమకూర్చాల్సి ఉంది. అంచనాలు రూపకల్పన చేసినా ఈ పథకం ఆచరణకు మాత్రం నోచుకోవట్లేదు. చిన్నపాటి పనులు మినహా తాగునీటి చెరువులకు మరమ్మతులు, పైపులైన్ల మార్పిడి, వేసవిలో పూర్తిస్థాయిలో నీరు అందుబాటులో ఉండేలా చెరువుల సామర్థ్యం పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం వంటి పనులు చాలా వరకు టెండర్ల దశలోనే ఉన్నాయి.

ప్రతి మనిషికి కనీసం 55 లీటర్ల మంచినీటి సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. జగనన్న కాలనీల్లో మంచినీటి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించి అంచనాలను సవరించింది. ప్రస్తుత ధరలకు అనుగుణంగా అంచనాలను రూపొందించారు. కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని గ్రామాలు, జగనన్న కాలనీల్లో రూ.702.70 కోట్లతో 1,635 పనులు చేయాలని నిర్ణయించారు. 2022 ఫిబ్రవరి 16న జీవోఆర్టీ నెంబరు 56, అలాగే 2022, నవంబరు 21న జీవోఆర్టీ నెంబరు 918 ద్వారా రెండు విడతలుగా ఈ పనులకు పరిపాలనాపరమైన అనుమతులిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 296 పనులకు రూ.83.01 కోట్లు, గన్నవరం నియోజకవర్గంలో 163 పనులకు రూ.58.67 కోట్లు, గుడివాడ నియోజకవర్గంలో 231 పనులకు రూ.83.05 కోట్లు, మచిలీపట్నం నియోజకవర్గంలో 212 పనులకు రూ.225.55 కోట్లతో పనులు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. పామర్రు నియోజకవర్గంలో 322 పనులకు రూ.103.76 కోట్లు, పెడన నియోజకవర్గంలో 279 పనులకు రూ.84.74 కోట్లు, పెనుమలూరు నియోజకవర్గంలో 132 పనులకు 64.25 కోట్లతో అంచనాలు రూపొందించి పంపితే ప్రభుత్వం రెండు విడతల్లో ఆమోదం తెలిపింది. మొదటి విడతగా 618 పనులకు రూ.159.07 కోట్ల అంచనాలతో 381 పనులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 140 పనులు రూ.10 కోట్ల విలువైనవి పూర్తిచేశారు. మిగిలిన పనులు టెండర్లు పిలిచే దశలోనే ఉన్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. రెండో దశలో 1,017 పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది. జలజీవన్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 637 జగనన్న కాలనీల్లో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసే పనిలో భాగంగా రూ.265.42 కోట్ల అంచనాలతో రూపొందించిన పనులున్నాయి. ఈ పనుల్లో కొన్నింటిని మాత్రమే పూర్తిచేయగా, అధిక శాతం పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది. ఈ క్రమంలో ఇంటింటికి కుళాయి ఎప్పటికి అందుబాటులోకి వస్తోందో తెలియని పరిస్థితి నెలకొంది.

నిరసనలు, నిరాహార దీక్షలు

- టిడిపి అధినేత చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో టిడిపి నాయకుల ఆందోళనలు


మైలవరంలో...


కంచికచర్లలో


జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో ఆదివారం కమల సెంటర్‌లో గల మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి సామూహిక నిరాహార దీక్షను విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు నెట్టెం శివరాం, శ్రీరాం సాయిప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్లలో టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం రిలే దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని టిడిపి అధిష్టానం పిలుపు మేరకు దీక్షలు చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు అరుణ, బండ్ల హరి, తదితరులు దీక్ష చేపట్టారు. సాయంత్రం 5 గంటల వరకు దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని తీవ్రంగా ఖండించారు. **తిరువూరు :** టిడిపి నాయకులు తిరువూరు బోసు బొమ్మ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన నిరాహార దీక్షకు సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు బొమ్మసాని మహేష్, తదితరులు దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్ విధించటాన్ని వ్యతిరేకిస్తూ తిరువూరులో టిడిపి నాయకులు, కార్య కర్తలు ఆదివారం ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో టిడి పి నియోజవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మె ల్యే నల్లగట్ల స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లంక నితీష్, ఎండి జానీ, దూరు బాలకష్ణ, చారు గుండ్ల ప్రసాద్, బూదేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం రిలేనిరాహార దీక్షలు చేశారు. సామూహిక నిరాహార దీక్షలో కొనసాగారు. సౌమ్య దీక్ష చేయడానికి పోలీసులు నిరాకరించడంతో స్థానిక టిడిపి నాయకులతో కలిసి కార్యాలయంలోనే నల్ల బ్యాడ్జీలతో, చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్లకార్డులను పట్టుకొని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. **గంపలగూడెం :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు రిమాండ్ విధించడంపై మండల ఎన్‌టిఆర్‌శ్రీ సేవా సమితి అధ్యక్షుడు చావా సతీష్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కొద్దిసేపు ఆ ప్రాంతమంతా టిడిపి నాయకులు నినాదాలతో హోరెత్తించారు. సంఘటనా స్థలంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు, గంపలగూడెం టౌన్ నాయకులు కాజా రవికుమార్ తదితరులు ఉన్నారు. **విజయవాడ :** విజయవాడ కోర్టు అవరణ దగ్గర లో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు. టి యన్ టి యు సి రాష్ట్ర అద్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అద్యక్షులుఎం.ఎస్.రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి,టి యన్ టి యు సి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్,శేషుబాబు,చలసాని రమణ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ యాదవ్, తదితర నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.


గంపలగూడెంలో నిరసన... (ఇన్‌సెట్‌లో) ఆత్మహత్యాయత్నం చేసిన సతీష్


తిరువూరులో...


నందిగామలో...

కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని అద్దాల బజార్‌లో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం వద్ద దేవాలయ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రావణమాసం ఆఖరి ఆది వారాన్ని పురస్కరించుకొని మహాలక్ష్మి అమ్మ వారిని దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనం తరం ఉదయ భాను మాట్లా డుతూ రాష్ట్రం సుఖశాంతులతో ఉండాలని, పాడిపంట బాగుండాలని, సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు.


శంకుస్థాపన చేసిన సామినేని ఉదయభాను


భవనం ప్రారంభిస్తున్న సామినేని

ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని కోదాడ రోడ్డు సామినేని విశ్వనాథం కార్మిక నగర్‌లో ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ స్థానిక డిపో సెంటర్‌లో ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ భవనం ప్రారంభోత్సవం చేయడం సంతోషదాయకమన్నారు. సభలు, సమావేశాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలో ఆటోనగర్ సమీపంలో నూతన ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, ప్రభుత్వ ఆస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, ఎపిపిటిడి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్రావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కళ్యాణం కష్ణారావు, కార్యదర్శి ఆనంద్, రీజనల్ నాయకులు ఇమామ్ తదితర యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన హిందీ పరీక్షలు

ప్రజాశక్తి - తిరువూరు : దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఈనెల 9, 10 తేదీలలో తిరువూరు సర్వోదయ పాఠశాలలో నిర్వహించిన హిందీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. పరిచయ14, ప్రాథమిక44, మధ్యమ 25, రాష్ట్ర 27, ప్రవేశిక 9, విశారద7, ప్రవీణ10 మంది మొత్తం 147 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల నిర్వహణ అధికారి మూర్తి తెలిపారు. హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ పరీక్షలను పర్య వేక్షించారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రజాధనాన్ని కాజేసినందుకే చంద్రబాబుకు రిమాండ్: మేయర్

ప్రజాశక్తి - విజయవాడ : అధికారం చేతులో ఉందని రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిన కారణంగా మాజీ సిఎం, టిడిపి అధినేతకు నేడు కోర్టు శిక్ష విధించింది తప్ప, దీనిలో ఎటువంటి రాజకీయ పరమైన అంశం లేదని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. తన స్వగృహంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయ పరమైన కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం కావాలని చంద్రబాబును కేసులో ఇరికించారనే టిడిపి వారి ప్రచారాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో స్కామ్ కేసులో రూ.271 కోట్లకు పైగా స్కామ్ జరిగినట్లు సిఐడి కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఇరు వర్గాల వాదనలు విన్న విజయవాడ ఎసిబి కోర్టు జడ్జి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చిం దన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధితో ముందుకు పోతుందని అన్నారు.


మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

'పవన్‌కల్యాణ్‌ను అడ్డుకోవడం నియంతృత్వమే'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా నాయకులు,రైతు పక్షపాతి పవన్ కళ్యాణ్‌ని అడ్డుకోవడం సూర్యునికి అరచేయి అడ్డుపెట్టడమే అవుతుందని జనసేన పార్టీ నగర కార్యదర్శి, 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ అన్నారు. ఆదివారం 48వ డివిజన్ జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొరగంజి వెంకట రమణ మాట్లాడుతు వైసీపీ పాలనలో జరుగుతున్న నియంతృత్వ చర్యలను ఖండించారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చేతిలో వైసీపీ ఓటమి తథ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వం ఓవర్ యాక్షన్ చాలా ఎక్కువ అయ్యిందని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ నియంతలా వైయస్ జగన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మహిళల మిస్సింగ్ కేసులు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల అదశ్యాల వంటి అంశాల నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించడానికి సీఎం జగన్ ప్రతిపక్ష నాయకుల్ని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర కార్యదర్శి వేవిన నాగరాజు, డివిజన్ ఉపాధ్యక్షులు మరుపిళ్ల సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జనసేన డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ


కరెన్సీ నోట్లతో అలంకరించిన ముత్యాలమ్మ

ముత్యాలమ్మకు కరెన్సీ నోట్లతో అలంకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ముత్యాలమ్మ గుడి బజార్‌లో గల శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం ధనలక్ష్మి అలంకారము చేశారు. వివిధ కరెన్సీ నోట్లతో గర్భాలయం మొత్తాన్ని సుందరంగా అలంకరించారు. భక్తులు అదిక సంఖ్యలో దేవాలయమునకు విచ్చేసి అమ్మవారి అలంకారం తిలకించి, తీర్థ ప్రసాదములు స్వీకరించినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారిని ధనలక్ష్మి అలంకరణ చేయుటలో ముత్యాలమ్మ దేవస్థానం కమిటీ గౌరవ సలహాదారు యర్రా శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ అప్పన మణికుమార్ వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్, సెక్రటరీ కొత్తా రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ళ సురేష్, కోశాధికారి అప్పన్న వెంకట పిచ్చయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి ఆందోళనలు






ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ క్షేత్రం సమీపంలో రహదారి పక్కన టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలకు పూను కున్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్‌రావు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, పార్టీ నాయకులు రావి రత్నగిరి, కర్ర సుధాకర్, చల్లపల్లి దిలీప్ కుమార్, తెలుగు మహిళ నాయకులు బండి నాగ వెంకట కనకదుర్గ పైడిపాముల కష్ణకుమారి చల్లపల్లి ఎంపీపీ విజయ రాధిక యా సం లంకమ్మ ఎలవర్తి చిన్న యుగంధరి విశ్వనాథపల్లి పాప తదితరులు దీక్షలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) ఆధ్వర్యంలో ఇంటిలో నిరాహారదీక్ష చేస్తున్న పామర్రు కుమార్ రాజా ఇంటి వద్దకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గుండపనేని శ్రీనివాసరావు (స్వామి), దగాని లెనిన్, చప్పిడి కిషోర్, మేడేపల్లి రవికుమార్, దానం పోయిన వెంకటనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం బస్ స్టాండ్ కు సమీపంలో టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లా డుతూ అక్రమ అరెస్టులతో సైకిల్ స్పీడును ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అలాగే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి న నేపథ్యంలో ఆదివారం అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఎన్నారై టిడిపి కో-ఆర్డినేటర్ తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించి ఎన్నారై టిడిపి శ్రేణులతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, విశాఖ పట్నం పార్లమెంట్ టీడీపీ ఇంఛార్జి శ్రీ భారత్ ,ఎన్నారై తెలుగుదేశం పార్టీ శ్రేణులు వెంకట్ కోగంటి, విజయ్ గుమ్మడి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి బదులు రాజారెడ్డి రాజ్యాంగం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబునాయుడును కలిసేందుకు బయలుదేరిన రాజేంద్రప్రసాద్, ఇతర నాయకులను పట్టణ ఎస్సై ఎన్.వీరప్రసా ద్, సిబ్బంది అడ్డుకున్నారు. పడమట వెం కటేశ్వరరావు, నరేశ్, జంపాన తేజ, పవన్, అప్పలనాయుడు వైవీబీ వెంట ఉన్నారు. **ఉంగుటూరు :** చంద్రబాబు అరెస్టు అన్యాయమని ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకట కష్ణారెడ్డి అన్నారు. అవినీతి ఆదేశాలతో నీతికి నిజాయితీ కి సంకెళ్లు వేసారన్నారు. చంద్రబాబు అరెస్టును బ్లాక్ డేగా గుర్తించాలని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే చంద్రబాబును అరెస్ట్ చేశారని తెలిపారు. లోకేష్ బాబు ప్రస్తుతం చేస్తున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుండి అనూహ్యంగా మద్దత్తు వస్తుండటంలో కంగారుపడిన వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిందని అన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్ తన స్వగహంలోనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిరసన దీక్ష చేశారు. పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** నారా చంద్రబాబు నాయుడు పై ప్రభుత్వ కక్ష సాధింపును నిరసిస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత నాయకులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో 2వ రోజు ఆదివారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో నిరసనలు చేశారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని రావి స్వగృం వద్ద టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, కోడాలి రామరాజుల అధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుపాల్గొన్నారు.

వెనిగండ్ల ఆధ్వర్యంలో 2వ రోజు కొనసాగుతున్న దీక్ష

చంద్రబాబు ఆక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టి రాష్ట్రంలో శాంతి బద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్‌లో తన గృహం వద్ద రెండవ రోజు నిరసన దీక్షను చెప్పాట్టారు.


గుడివాడలో...


పెదపారుపూడిలో...


గుడివాడలో...


బంటుమిల్లిలో...



గన్నవరంలో...


మచిలీపట్నంలో..



ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం కష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘం ఆధ్వర్యంలో బాల, బాలికల జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి సతీష్ ఆదివారం తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు కాకినాడలోని జెడ్పి హాల్లో సెప్టెంబర్ 12న అండర్ 10, 12 రెండు విభాగలలో జరగబోయే బాల, బాలికల రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. గన్నవరం ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాలు నాగరాజు, ఆంబిటస్ పాఠశాల క్రికెట్ శిక్షకులు కాటూరి శ్రీనివాసరావు, ఆంజనేయులు, సాంబశివరావు, శివరామ కష్ణా, పొట్రూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలు : అండర్ 12 బాలుర జట్టు ఇప్పీ విభాగంలో వి. జితిన్ చంద్, వై. లోహిత చంద్ర, ఇ. జిష్ణు, జి. అభినవ్. ఫోయిల్ విభాగంలో : యస్. కే షాఫరాన్, యస్. సాంబశివరావు, యం. సాజీత్, సాబ్రే విభాగంలో : బి. రామచరణ్, బి మనోరంజిత్, బాలికల ఫోయిల్ విభాగంలో : డి. ప్రహర్ష, యం. భావన, ఇప్పీ విభాగం లో..కే. షర్మిల, ఏ. లక్ష్మి శ్రీ, వి. కార్తీక, సిహెచ్. విగ్నిత, సాబ్రే విభాగంలో : యన్. జాహ్నవి, జి. హేమ లత, యం. ముఖిలిత. అండర్ 10 బాలుర ఫోయిల్ విభాగం లో యస్. కే షమీర్, వై. సుజయ్, ఇప్పీ విభాగంలో : పి అభిజిత్ , యన్. కార్తికేయ శోభన్, కే. సోను శిరీష్, సాబ్రే విభాగంలో : డి. హాశ్విక్, బి. సాధ్విక్, టి. అభిషేక్ , బాలికల ఫోయిల్ విభాగంలో డి. హేమశ్రీ, యన్. కార్తికేయ శోభ, జి హారిక తదితరులు ఎంపికైయ్యారని సతీష్ తెలిపారు.



మధుమేహ ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్య క్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రజిని 85 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చలసాని శ్రీధర్, లైన్స్ క్లబ్ సభ్యులు సూరపనేని పరమామయ్య, సిహెచ్ రాజా, బాలాజీ, పి చిట్టిబాబు, జి రామకష్ణ, మురళి పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానమే

ప్రజాశక్తి-అవనిగడ్డ : నేరాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమే కావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోవా గోవర్ధన్ తెలిపారు. ఆదివారం ఆయన ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ హత్య చేసిన అనంతబాబుకు ఉన్న స్వేచ్ఛ ఇతరులకు లేదా అని ప్రశ్నించారు. నాడు జగన్ నేడు చంద్రబాబు ఇరు పార్టీల ముఖ్య నేతలు పోలీసుల కస్టడీలకు వెళ్లడం చట్టాల గొప్పతనం అన్నారు. గతంలో పోలీసులు రాజకీయాలకు సంబంధం లేకుండా స్వయం ప్రతిపత్తితో కొంతైనా తమ విధులను నిర్వర్తించడం చూసామని కానీ నేడు అధికార పార్టీకి అనుకూలంగా ఇతరులకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తాం చూస్తుంటే ప్రజల్లో ఆ వ్యవస్థపై ఉండే నమ్మకం సడలిపోతుందన్నారు.

'జనసేన' నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శనివారం రాత్రి రోడ్డు మార్గంలో హైదరాబాద్ నుండి వస్తుండగా ఏపీ పోలీసులు ఆయనను అడ్డుకోవడంపై జనసేన పార్టీ కార్యకర్తలు అర్ధరాత్రి అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్ వద్ద ధర్నాకు దిగారు. మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, పార్టీ నాయకులు తుంగల నరేష్, పప్పు శెట్టి శ్రీను, గుగ్గిలం అనిల్, సూర్యపాగ ప్రశాంత్, కో సూరు అవినాష్, తుంగల పండు, చింతలపూడి శివ, కట్ట రమేష్, కమ్యూని సాయి, తిమ్మన వంశీ, అప్పికట్ల శ్రీ భాస్కర్ రేపల్లె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న జనసేన నాయకులు



క్యూ లైను పనులను ప్రారంభిస్తున్న దుర్గగుడి ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

దసరా ఉత్సవాలకు క్యూలైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దసరా మహోత్సవాలు -2023 సందర్భంగా దసరా పనుల్లో భాగంగా ప్రతి సంవత్సరం వలె వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద నుండి క్యూ లైన్ పనులు ఆదివారం ప్రారంభించారు. ఆలయ వైదిక కమిటీ వారు సూచించిన మేరకు ఆదివారం ఉదయం 10.30 గంటలకు పూజలు నిర్వహించి క్యూ లైన్ పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి చిత్రపటానికి ఆలయ వైదిక, అర్చక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి క్యూ లైన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కష్ణ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్.కోటేశ్వరరావు, లింగం రమాదేవి, వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్య, మురళీధర్ శాస్త్రి మరియు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొని దసరా క్యూ లైన్ పనులు ప్రారంభించారు.



వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు, ఆర్‌సిఎం బిషప్ వెలగతోటి రాజారావు, తదితరులు

వేళాంగిని మాత వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని వేళాంగిని మాత క్యాథలిక్ (ఆర్.సి.యం) చర్చ్‌లో మేరీ మాత జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎం బిషప్ వెలగతోటి రాజారావు శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావును శాలువాతో సత్కరించి, ఆశీస్సులు అందజేశారు. ఆర్.సి.యం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో సుమారు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఐపియస్‌కు ఎంపికైన యం.సుజిత్ సంపత్ తల్లిదండ్రులైన కో ఆప్షన్ సభ్యులు యం. దాసు దంపతులను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, బిషప్ రాజారావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, కౌన్సిలర్ యాకూబ్ ఆలీ, కోఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, పిల్లి జయరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆత్మహత్యల నివారణపై సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానవ జీవితం చాలా విలువైనదని, ఏ సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.కె.అయోధ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హజరైన డాక్టర్ ఆర్.కే. అయోధ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాపితంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదులు సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తాము పనికిరాము అనే భావనతో ఉన్నవారు, నిరాశవాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ప్రతి ఏడాది దేశంలో లక్షన్నర మంది ఆత్మహత్యలకు గురై అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకోవటానికి కూడా ధైర్యం కావాలన్నారు. ఆధైర్యాన్ని సమస్యలను ఎదుర్కోవటానికి ఉపయోగించి ఆశతో ముందడుగు వేస్తే మంచి విజయాలు సొంతమవుతాయన్నారు. యువతలో ఎంతో గొప్ప శక్తియుక్తులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు వీ శేషగిరిరావు, ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు.



మాట్లాడుతున్న మానసిక వైద్య నిపుణులు ఆర్.కె. అయోధ్య

చాకలి ఐలమ్మ వర్ధంతి



విస్సన్నపేటలో ఐలమ్మ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు



24వ డివిజన్‌లో ఐలమ్మ వర్ధంతి సభ

విస్సన్నపేట, విజయవాడ : చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం విస్సన్నపేటలో రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జేటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీర వనితని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ముంగ జయరాజ్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు బీఎస్పీ మండల అధ్యక్షులు ఆడిమిల్లి మల్లయ్య తాపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిపోయిన అప్పారావు మాజీ అధ్యక్షులు రజక సంఘం మండల అధ్యక్షులు సాగుర్తి శ్రీనివాసరావు ప్రింట్ ఎలక్ట్రికల్ మీడియా అధ్యక్షులు మేకల కిరణ్ కంకటి మోహన్రావు మాస్టర్ రిక్షా వర్కర్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు దుర్గారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కస్తూరి పేటలో కోరట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో మహిళా సంఘం నాయకురాలు కాజా సరోజ మాట్లాడుతూ ఐలమ్మ ప్రజల స్వేచ్ఛ స్వతంత్రం వెట్టి చాకిరి విముక్తి కోసం భూమి కోసం సాయిధరైతంగా పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మను ఈ తరం ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరట్ల శ్రీనివాసరావు, కాజా గురుమూర్తి సూర్యనారాయణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూపతి గురుమూర్తి సంస్మరణ సభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కార్మిక పక్షపాతి భూపతి గురుమూర్తి అని సిపిఐ నగర్ కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు భూపతి గురుమూర్తి సంస్మరణ సభ ఆదివారం వించిపేట వద్ద డివిజన్ పార్టీ కార్యదర్శి పగిడి కత్తుల రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ ఎఐటియుసి అనుబంధంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ అనంతరం ఉద్యోగ, కార్మికుల మధ్య ఐక్యత కోసం, సమస్యల పరిష్కారం కోసం, గురుమూర్తి నిరంతరం కషి చేశారని గుర్తచేశారు. ఐదు శతాబ్దాలు గడిచినా యూనియన్‌లో సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గురుమూర్తి కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



భూపతి గురుమూర్తికి నివాళులర్పిస్తున్న కోటేశ్వరరావు తదితరులు



ప్రత్యేక పూజలో పాల్గొన్న సామినేని ఉదయభాను

బాల సైదా బాబా దర్గా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణం అగ్రహారం సమీపంలో ఉన్న బాల సైదా బాబా దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఆదివారం అగ్రహారం సమీపంలో ఉన్న బాల సైదా బాబా దర్గాలో అగ్రహారం గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ ఖాజా ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ బాల సైదా బాబా దర్గా అభివద్ధికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఈ దర్గా వద్ద వర్షాలు కారణంగా ఎక్కువ బురద చేరుతూ ఉండేదని నా దష్టికి తీసుకురావడంతో మట్టి తోలించి చదును చేయించినట్లు తెలిపారు. అలాగే ఈ దర్గా వద్దకు భక్తులు ఎక్కువగా వస్తూ ఉంటారని వారి సౌకర్యార్థం త్వరలో రేకుల షెడ్డు ఏర్పాటు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ ఢిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.



అయోధ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృష్ణప్రసాదు, తదితరులు

శ్యాంబాబు కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని శక్తినగర్‌కు చెందిన నల్లమోతు శ్యాంబాబు ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని శ్యాంబాబు నివాసానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాదు, శ్యాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్యాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.


ఘనంగా ముత్యాలమ్మ జాతర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గ్రామ ఆడపడుచులు అమ్మవారికి బోనాలు సమర్పించి, పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ మద్దుల రామకష్ణ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి జాతర చేశారు.

సిప్లా అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సిప్లా సంస్థ వివిధ మందులపై ప్రజలకు అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తుందని ఇందులో భాగంగానే రోగులకు పలు వ్యాధులపై అవగాహనా ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.మల్లిఖార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. పాకెట్ ఏసెస్ సంస్థ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని సిప్లా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉబ్బసంపై అపోహలను తొలగించడం, ఇన్‌హేలర్ అమోదాన్ని మెరుగుపరచడం, ఆస్తమాటిక్స్‌ను బెరోక్ జిందగీ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియచేశారు. సిప్లా సంస్థ రానున్న కాలంలో కూడా మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహణ కల్పించడంలో అగ్రభాగాన ఉందని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : జోగి


సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-గూడూరు : అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందచేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు.ఆదివారం గూడూరు మండలం కంకటావ సచివాలయ పరిధిలోని ఆర్విపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారందరికీ తెలియజేస్తూ ,అర్హులైన వారు ఎవరైనా వుంటే వారికి ఎవరికైనా పథకాలు రాకుంటే అలాంటి వాటికి పరిష్కరించాలంటూ సచివా లయం ఉద్యోగులను ఆదేశించారు. గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్ల ప్రజలు ఎంతో ఆదరణ చూపిస్తున్నారన్నారు. ప్రజలే వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో సంతోషంగా వివరాలు తెలియజేస్తూన్నారన్నారు.ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించడం పట్ల ప్రజలు జగనన్న పట్ల అపారమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వీపల్లి గ్రామ సర్పంచ్ రాజులపాటి రేణుక జమదగ్ని, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన ఏఎంసీ చైర్ పర్సన్ చారుమతి రామానాయుడు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, తహసిల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సుధాకరరావు కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : టీడీపీ కార్యకర్తలు గుండె ధైర్యంతో పోరాడాలని ఇంకెవరూ గుండెపోటుకు గురి కాకూడదని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం తాడేపల్లిలో టీడీపీ కార్యకర్త కొడాలి సుధాకరరావు భౌతిక కాయాన్ని బుద్ధప్రసాద్ సందర్శించి నివాళులు అర్పించారు. చంద్రబాబు అరెస్టు వార్త టీవీలో చూసి సుధాకరరావు గుండెపోటుతో మతి చెందారు. సుధాకరరావు కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైసీపీకి పోయే కాలం రాబట్టి చంద్రబాబును అరెస్ట్ చేశారనీ, పవన్ కళ్యాణ్ ను అడ్డుకున్నారన్నారు. తెలుగు జాతి మొత్తం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలన్నారు. తెలుగు ప్రజలు గుండె ధైర్యంతో ఈ దుష్ట ప్రభుత్వం సాగనంపేందుకు పోరాడాలన్నారు. బుద్ధ ప్రసాద్ వెంట టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకష్ణ, అయినపూడి భానుప్రకాష్, పరిసే చలపతి, దిరిశం వెంకట్రావు, యార్లగడ్డ వీరభద్రరావు, దండమూడి శివ నాగేశ్వరరావు, సూరపనేని శివరాం ప్రసాద్, కొడాలి లక్ష్మణ రావు, మొవ్వ కోటేశ్వరరావు, దోనేపూడి శ్రీనివాసరావు, దిరిశం వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.




గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కోట ముత్యాలమ్మ గ్రామ దేవత భారీ గ్రామోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం ఆఖరి ఆదివారంను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ నగర్ రామాలయం నుంచి భారీ ప్రభతో డబ్బు వాయిద్యాలతో బాణ సంచాలతో ఘంటసాల, దేవరకోట గ్రామాల ఇలవేల్పు అయిన కోట ముత్యాలమ్మ ఆలయానికి రెండు కిలోమీటర్ల మేర భారీ ఊరేగింపును జరిపారు అమ్మవారి ఆలయం చుట్టూ భారీ ప్రభతో భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు జరిపి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవత కోట ముత్యాలమ్మ ఆలయంలో విశేష పూజలు జరిపారు. గ్రామోత్సవ కమిటీ సభ్యులు అయినపూడి గాంధీ, గుర్రం రమేష్, గద్దె నాగేశ్వరావు, కైలా కాంతారావు, కాకర్లమూడి వెంకటేశ్వరరావు పూజా కార్యక్రమాల్ని పర్యవేక్షించారు.

అమరావతి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- 500 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : అమరావతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని యలమర్రు గ్రామంలో ఆదివారం మాజీ సర్పంచ్ సూరపనేని వెంకట సత్యనారాయణ నివాసగహంలో నిర్వహించారు. తానా ట్రస్టీ ఆర్థిక సహకారంతో మణిపాల్ ఆసుపత్రి వైద్యులు నిర్వహించిన ఈ వైద్యశిబిరాన్ని మాజీ మంత్రి వడ్డే శోభనాదేశ్వర రావు నిర్వాకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమాజ అభివద్ధిలో భాగంగా విద్య వైద్యం గ్రామంలో పలు అభివద్ధి కార్యక్రమాలు సంస్థ నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం కషి చేయాలన్నారు. దీనిలో భాగంగా 500 మంది ఆర్థో గుండె క్యాన్సర్ బిపి గగర్ లపలు రకాల వైద్య సేవలు అందించి రక్త పరీక్షలు క్యాన్సర్ పరీక్షలు ఈసీజీ నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అమరావతి సేవా ఫౌండేషన్ ప్రతినిధులు అట్లూరి శ్రీనివాసరావు సూరపనేని వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ సమస్త ఆధ్వర్యంలో మరెన్నో సేవలు కార్యక్రమం చేపట్టామని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు అనూష, సుంకర రమేష్, చెరుకూరి రమేష్, చెరుకూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


వైద్య చేయించుకునేందుకు వచ్చిన రోగులు


ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం : పెద్ద అవుటపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్ బారాలకు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. పెరిగిన విద్యుత్ చార్జీలు, కరెంటు బిల్లులు తగ్గేవరకు పోరాటం చేయాలని ప్రతి ఇంట ప్రచారం చేశారు. ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కడవకొల్లు రామరాజు, సీతారామరాజు, జ్యోతి, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు.

అధ్వానంగా ముస్తాబాద రహదారి


గతుకులమయంగా ఉన్న రహదారి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలోని ప్రధాన రహదారి వర్షాలకు తోడు భారీ లోడుతో లారీలు తిరుగుతూ ఉండటం వల్ల పూర్తిగా ధ్వంసం అయింది. చినుకు పడితే చాలు చెరువును తలపిస్తోంది. గత మూడు నెలలుగా ఈ పరిస్థితి ఏర్పడింది. రోడ్డు దెబ్బతిన్న కనీసం పట్టించుకున్న అధికారి లేరని గ్రామ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన చోదకులు రోడ్డుపై విడుతూ గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు నెలల కాలంలో 30 మంది గాయపడినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. గ్రావెల్ తరలించకపోతున్న గుత్తేదారులు ఈ రోడ్డు పాడైపోతున్న పట్టించుకోని దుస్థితి ఉంది. గ్రామంలో వైసీపీ నాయకులు ఉన్న వారు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. కనీసం ప్యాచ్ వర్క్ అన్న చేయించి భారీ వాహనాలను గ్రామంలోకి రాకుండా వేరే దారి లో మళ్లించగలరని జనాలు అభ్యర్థిస్తున్నారు.. 5000 మంది నిత్యం ప్రయాణించే రహదారి ఇది కావడం గమనార్హం.భారీ వాహనాలు గ్రామంలోకి రానికుండా దారి మళ్లించవలసినదిగా అధికారులను ముస్తాబాద గ్రామస్తులు కోరుచున్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

ఫిన్వేస్కో కాపిటల్ కార్యాలయం ప్రారంభం



ప్రజాశక్తి-గుడివాడ : నా అత్మీయులచే నడపబడుతున్న ఫిన్వేస్కో కాపిటల్ ఇండియాలో తన కార్యాలయలను విస్తరించి ప్రజలకు సేవ చేస్తున్న దేశవ్యాప్తంగా మన్ననలు పొందాలని సినీహీరో విరాజ్ అశ్విన్ అన్నారు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని పేరుమళ్ళ కేశవరావు అసుపత్రి ఎదురుగా ఫిన్వేస్కో కాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్‌బిఎఫ్‌సి) నూతన కార్యాలయాన్ని సినీహీరో విరాజ్ అశ్విన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో డైరెక్టర్లు లింగమనేని రత్నాకర్, కెవిటి రమేష్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర, రాకేష్‌లతో కలసి సినీహీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ రిజ్వర్వ్ బ్యాంక్ నిభందనల ప్రకారం వ్యాపారుస్తులకు, ఆర్థిక సేవలను అందిచడం తమ లక్ష్యమన్నారు. పర్సనల్ రుణాలు అందించడ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి యుగంధర్, సీతారామ్, ఉప్పలపాటి శ్రీనివాస్, విజయభాస్కర్, పి.రమేష్, బాబాస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పెడన : దేవాంగ ప్రముఖులు, ప్రముఖ చేనేత, కలంకారి వ్యాపారవేత్త విజయానంద విద్యాసంస్థల చైర్మన్ పిచ్చుక కోటేశ్వరరావు,హేమాక్షి దంపతులుపెడన పట్టణం బ్రహ్మపురం లోని వారి స్వగహంలో సుమారు 70 మంది వధా మహిళలకు చీరలు, పండ్లు మరియు కొంత ధనాన్ని ఆదివారం పంపిణీ చేశారు.



భారీ వర్షం

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలో భారీ వర్షం కురిసింది. నగరం తడిచిముద్దయింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయములో ప్రారంభమైన వర్షం రాత్రి పొద్దు పోయేంత వరకు కురుస్తూనే ఉంది. పగలు ఎండ, రాత్రి సమయానికి వాతావరణం చల్లబడి ఆకాశం మేఘావృతమై ఒక్క సారిగా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షం కారణంగా జనజీవనం స్తంభించింది.



బీసెంట్‌రోడ్డు, ఇతర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు నిలిచిపోయాయి. అస్తవ్యస్తంగా తయారయిన డ్రైనేజీతో నీరు రోడ్లమీదనే ప్రవహించింది. వన్‌టౌన్‌లోని భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీ, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కబేళా, నైజాంగేటు, టుటౌన్‌లోని మ్యూజియం రోడ్డు, బిగ్‌బజార్, బీసెంట్ రోడ్డు, గాంధీనగర్, హనుమాన్‌పేట, సింగ్‌నగర్, సిద్దార్థా ఫాలీక్లీనిక్ రోడ్డు,పటమట రైతు బజార్, గురునానక్ కాలనీ, అయ్యప్పనగర్, రాణిగారితోట, కృష్ణలంక తదితర ఏరియాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

విజయవాడలో హైఅలర్ట్

ప్రజాశక్తి-విజయవాడ

టిడిపి శ్రేణులు తీవ్ర విచారంలో మునిగిపోయారు. మాజీ సిఎం, టిడిపి అధినేతకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో విజయవాడ సిఐడి కోర్టు జడ్జి 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదివారం తీర్పు వెలువరించారు. ఈ నెల 22వరకు జ్యూడీషియల్ రిమాండ్‌కు చంద్రబాబును తరలించనున్నారు. విజయవాడ సిఐడి కోర్టులో విరువర్గాల వాదనలు ప్రారంభమైన ఉదయం 6 గంటల నుంచి తీర్పు వెలువరించిన రాత్రి 7 గంటల లోపు వరకు కూడా కోర్టు పరిసర ప్రాంతాల్లో పోలీసులు హై ఎలర్ట్ ప్రకటించి, శాంతిభద్రతలను పర్యవేక్షించారు. జడ్జీ తీర్పు అనంతరం చంద్రబాబును పోలీసు అధికారులు వారి ఆధీనంలోకి తీసుకొని, కోర్టు హాలు నుంచి తన కాన్వాయ్ వరకు రోప్ పార్టీ సాయంతో పోలీసు అధికారులు చాలా జాగ్రత్తలు తీసుకొని రాజమండ్రి సెంట్రల్ జైల్‌కు తరలించారు. ఈ క్రమంలో టిడిపి శ్రేణులు, అభిమానులు ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడకుండా ఉండే విధంగా కోర్టు పరిసరాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కోర్టు ఏరియాలో మూడంచల భద్రతా ఏర్పాట్లు చేసి, అడుగడుగునా సోధిస్తూ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి శ్రేణుల్లో ఎవరయినా అల్లర్లు సృష్టించినా, ఆందోళనలను దిగినా అటువంటి వారిని అదుపులోకి తీసుకొని ఆయా పోలీస్టేషన్లకు తరలించడానికి వీలుగా పలు వాహనాలను సైతం రంగం సిద్ధం చేసి, అందుబాటులో ఉంచారు. కోర్టు పరిసర ప్రాంతాలను పోలీసులు వారి ఆదీనంలోకి తీసుకొని, నాలుగు వైపుల డేగ కన్నుతో అన్నట్లుగా పరిశీలిస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షించారు. నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా కోర్టు వద్దకు చేరుకొని స్వయంగా శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఇటీవల వరకు కృష్ణాజిల్లా ఎస్‌పిగా పని చేసి, ప్రస్తుతం కాకినాడ ఎస్‌పిగా ఉన్న రవీంద్రనాద్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి లక్ష్మీపతి, ఎసిపి రమణమూర్తి , పలువురు ఎడిసిపిలు, డిఎస్‌పిలు, ఎసిపిలు, పదుల సంఖ్యలో సిఐలు, వందల సంఖ్యలో ఎస్‌ఐలు, భారీ సంఖ్యలో పోలీసు సిబ్బందిని రంగంలోకి దించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. సాయంత్రం 4 గంటల నుంచే కోర్టు ఏరియాలో హై ఎలర్ట్ ప్రకటించి, కోర్టు పరిసరాలను అణువణువునా సోదాలు చేస్తూ పోలీసులు పరహారా కాశారు. కోర్టు ఆవరణలోకి ప్రజాప్రతినిధులు, ఇతర విఐపిలను సైతం పరిశీలించిన తరువాతనే లోనికి పంపించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వందల మంది పోలీసు బలగాలను కోర్టు, దాని పరిసర ప్రాంతాల్లో ఉంచి, శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

తీవ్ర విచారంలో టిడిపి శ్రేణులు

తీవ్ర విచారంలో టిడిపి శ్రేణులు మునిగిపోయాయి. ఈ కేసు నుంచి తమ నాయకుడు బయటకు వస్తాడనే ఎంతో ఆశతో ఎదురు చూసిన టిడిపి నాయకులు, ఆపార్టీ శ్రేణులు, అభిమానులు 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తున్నట్లు జడ్జి తీర్పు వెలువరించడం, ఆ విషయం ఆయా ఛానల్స్‌లో వార్త స్క్రోలింగ్ వెలువడిన వెంటనే వారు తీవ్ర విచారంలోకి వెళ్లారు. అనేక మంది కన్నీటి పర్యంతమయ్యారు. ఆయా ఛానల్స్ ద్వారా అందుతున్న సమాచారం ఆధారంగా, పలువురు న్యాయవాదుల నుంచి వస్తున్న సమాచారం మేరకు స్కిల్ స్కామ్ నుంచి తమ నాయకుడు తప్పని సరిగా బయటకు వస్తాడనే గంపెడాశతో ఉన్న టిడిపి నేతలు, ఆపార్టీ శ్రేణులు చంద్రబాబు బయటకు వచ్చిన వెంటనే భారీ స్థాయిలో సంబరాలు చేయాలని అన్ని రకాల ఏర్పాట్లు రడీ చేసుకున్నారు. చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకంతో పాటు విజయవాడ నగరంతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున సంబరాలు, ఊరేగింపులు చేయాలని సిద్దం చేశారు. తీరా జడ్జీ తీర్పు అనంతరం ఆపార్టీ శ్రేణులు తీవ్ర దుఖ:ంలోకి వెళ్లారు. చేసుకున్న ఏర్పాట్లు కూడా వృధాఅయ్యాయని పలువురు ఆ పార్టీ నేతలు వ్యక్తం చేశారు. ఉదయం నుంచి జడ్జీ తీర్పు వెలువరించేంత వరకు కోర్టుకు దూరంగా నాలుగు వైపుల పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనలు, నిసనలు వ్యక్తం చేశారు. బాబు బయటకు రావాలని, జగన్మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ పెద్ద పెట్టున టిడిపి శ్రేణులు నినాదాలు చేశారు. విజయవాడ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో రెచ్చిపోయి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. వీరిని నియంత్రణ చేయడానికి పోలీసులకు తలకుమించిన భారంగా తయారయింది. పెద్దఎత్తున గుమిగూడి ఉండటంతో వారిని చెదరకొట్టడానికి పోలీసు అధికారులు తీవ్ర కష్టపడాల్సి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా కూడా టిడిపి శ్రేణులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేశారు. రిమాండ్ వార్త విన్న తరువాత తీవ్ర నిరాశకు లోనైనా టిడిపి నేతలు, ఆపార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వంపై శాపనార్ధాలు పెడ్తూ తీవ్ర విమర్శలకు దిగారు.



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు



కోర్టు వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న సిపి కాంతిరాణా టాటా

కర్ఫ్యూ వాతావరణం

ప్రజాశక్తి - విజయవాడప్రతినిధి

విజయవాడలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. నగరంలోని కోర్టు కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లోని రహదారుల్లో బ్యారీకేడ్లు ఏర్పాటు చేశారు. వాహనాలు, మనుషుల రాకపోకలను పూర్తి స్థాయిలో నిలిపి వేశారు. శనివారం మధ్యాహ్నం నుంచే కోర్టు ఆవరణాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసు బలగాలను భారీ స్థాయిలో మోహరింప చేయడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. మరో వైపు విజయవాడ నగరంలోను, ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం కూడా తెలుగుదేశం నేతల గృహ నిర్బంధం కొనసాగింది. ఇంటి నుంచి బయటకు రానీకుండా పోలీసులు నిర్బందించారు. అంతేకాకుండా రహదారులు, ప్రధాన కూడళ్లతో పాటు పలు ప్రాంతాల్లో పోలీసుల బలగాలను పెద్ద ఎత్తున మోహరింప చేశారు. రిమాండ్ విధించిన అనంతరం చంద్రబాబును ఆయన కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు కలిశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో పాటు కుమారుడు లోకేష్, కోడలు బ్రాహ్మణి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చంద్రబాబు పరస్పరం ధైర్యం చెప్పుకున్నట్లు సమాచారం. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, జవహర్, చిన రాజప్ప, మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, విజయవాడ ఎంపి కేశినేని నాని చంద్రబాబును కలిశారు. జుడీషియల్ రిమాండ్ నేపథ్యంలో చేపట్టాల్సిన పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, బెయిల్ పిటీషన్‌లపై చర్చించినట్లు సమాచారం. అనంతరం ఎంపి కేశినేని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యువత భవిష్యత్ కోసమే చంద్రబాబు సీమెన్స్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబుపై కేసు పెట్టారని మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కొందరు పోలీసు అధికారులు తమ ప్రమోషన్లు, బదిలీల కోసం అతిగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. చివరికి ధర్మానిదే అంతిమ విజయమని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు.

మొదటిపేజీ తరువాయి

హామీల అమలుకు 'వేడుకోలు'

ఉన్న అన్ని సంఘాలు ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వేడుకోలు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు అంకాని శేషుబాబు, కృష్ణా జిల్లా అధ్యక్షురాలు వనజ, ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు సరిత, ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఈ-ఫామ్ మార్కెటింగ్'తో సత్వర సేవలు

చోట ంచేసుకుంటున్నాయి.

ప్రశ్న: జిల్లాలో మార్కెటింగ్ కమిటీలెన్ని?

జిల్లాలో ఆరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు పని చేస్తున్నాయి. విజయవాడ, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరులో మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి. వరి, మిర్చి, పత్తి, సుబాబుల్, మొక్కజొన్న, మినుములు తదితర పంటల అమ్మకాలు, కొనుగోలు వంటి ప్రక్రియ ఈ మార్కెటింగ్ కమిటీల ద్వారా జరుగుతున్నాయి. మార్కెటింగ్ సెస్ (ఫీజు)ల రూపంలో క్రమం తప్పకుండా వసూలు చేయడం జరుగుతుంది. వ్యవసాయ పంటలు, వాటి ఉత్పత్తులు అక్రమ రవాణా, వాటి వ్యాపారం నిలువరించేందుకు జిల్లా వ్యాప్తంగా 15 చెక్‌పోస్టులు పని చేస్తున్నాయి.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని రైతు బజార్లు పని చేస్తున్నాయి?

విజయవాడ నగరంతో పాటు రూరల్ ప్రాంతంలో మొత్తం 14 రైతు బజార్లు నడుస్తున్నాయి. ఇటీవల విజయవాడ నగరంలో మూడు రైతు బజార్లు కొత్తగా ప్రారంభమయ్యాయి. కృష్ణలంక, జిఎస్ రాజు రోడ్డు, సాంబమూర్తి రోడ్డులోని రైతు బజార్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు నగరంలో మొత్తం ఎనిమిది రైతు బజార్లు పని చేస్తున్నాయి. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు సరసమైన ధరలకు, నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నాం. రైతు బజార్లను సంబంధిత సెక్రటరీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. విజయవాడ నగరంలో భవానీపురం, సింగ్‌నగర్, పాయకాపురం, సాంబమూర్తి రోడ్డు, జిఎస్ రాజు రోడ్డు, కేదరేశ్వరపేట, కృష్ణలంక, పటమట, రూరల్ పరిధిలోని కంచికచర్ల, జగ్గయ్యపేట, నందిగామ, ఇబ్రహీంపట్నం, మైలవరం, తిరువూరుల్లో రైతు బజార్లు పని చేస్తున్నాయి.

టిడిపి నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సిల్క్ డెవలప్మెంట్ సంస్థ నిధులు దుర్వినియోగం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏసీబీ కోర్టు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించడం జిల్లాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబు రిమాండ్‌ను జీర్ణించుకోలేకపోతున్నారు. అరెస్టులు, గృహ నిర్బంధాలు లెక్కచేయకుండా ఆదివారం టిడిపి శ్రేణులు జిల్లాలో నిరసనలకు దిగారు. గృహ నిర్బంధాలు, విధించినా ఎక్కడకక్కడ ఇళ్ళలోనే నేతలు సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. చంద్రబాబుకు రిమాండ్ విధించారని వార్త తెలిసిన వెంటనే అవనిగడ్డలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. పామర్రులో రిమాండ్‌కు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వరల కుమార్‌రాజా, టిడిపి నాయకులు కార్యకర్తలు నాలుగు రోడ్ల సెంటర్లో నిరసన చేపట్టారు. నిరసనకు దిగిన టిడిపి నేతలను పోలీసుల అరెస్ట్ చేశారు. చంద్రబాబు అరెస్టన జీర్ణించుకోలేక పమిడిముక్కల మండలం గుర్రాలలంక గ్రామానికి చెందిన బోలెం పుణ్యవతి(60) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

మరోపక్క అన్ని మండలాల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు విస్తత బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి మండలంలో 144 సెక్షన్ అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు జరగకుండా పోలీసులు ఎక్కడకక్కడే టిడిపి నేతలను గహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో నేతలు తమ స్వంత గృహాల్లోనే సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు సామూహిక నిరాహారదీక్షకు పార్టీ కార్యాలయానికి వెళ్తుండగా హౌస్ అరెస్ట్ చేశారు. మచిలీపట్నంలో, రూరల్ మండలంలో కార్యకర్తలు స్వంత గృహాల్లోనే సామూహిక నిరాహార దీక్షలు చేశారు. అవనిగడ్డలో మండలి బుద్ధ ప్రసాదు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరిగింది. పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్‌ను పోలీసులు గహ నిర్బంధం విధించడంతో ఆయన స్వగ్రామైన నాగేశ్వరరావు పేటలో నిరాహార దీక్ష చేపట్టారు. పెడనలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావుకు పోలీసులకు గృహ నిర్బందం విధించారు. అలాగే గుడివాడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత వెనిగండ్ల రాము లు వారి వారి కార్యాలయాల్లో సామూహిక నిరాహార దీక్షలు చేశారు. పామర్రు నియోజకవర్గంలో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు జరిగాయి. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో నేతలు తమ కార్యాలయాల్లో సామూహిక నిరాహార దీక్షలు జరిగాయి నియోజకవర్గ కేంద్రాలతో పాటు పలు మండల కేంద్రాల్లోనూ సామూహిక నిరాహార దీక్షలు జరిగాయి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. ఆదివారం సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద సర్వజన స్నేహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీన్ కార్నివాల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఏర్పడుతుం దన్నారు. పర్యావరణం అంటే వాతావరణం సమతుల్యత ఉండట మేనని, తద్వారా జీవుల మనుగడ సాధ్యమవు తుందన్నారు. తినటం కోసం బతకడం కాదని ఆరోగ్యంగా జీవించడానికి బ్రతకాలని సూచించారు. పంటలలో విపరీతంగా రసాయనిక ఎరువులు పురుగు మందులు వినియోగించడం వల్ల ఎక్కువమంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రకతి వ్యవసాయాన్ని తప్పకుండా ప్రోత్సహించాలన్నారు. అందుకోసమే తమ ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం గ్రామాలలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో 105 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నారని చెప్పారు. పర్యావరణం పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో వారు మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడతారని సూచించారు. కష్ణా, గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జనాలు ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటడం ద్వారా



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు

పర్యావరణాన్ని పరిరక్షించు కుంటామన్నారు. రాజ్యానికి హానికరమైన ఆహార పదార్థాల కు దూరంగా ఉండాలని పెరటి తోటలు పెంచుకోవడం ద్వారా మన కుటుంబంతో పాటు మరికొన్ని కుటుంబాలను కూడా ఆరోగ్యంగా ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకోసం ఒక 15 నిమిషాలు శ్రమ చేస్తే సరిపోతుందని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్వజన స్నేహ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ సిస్టర్ సుగుణ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రోజురోజుకు పర్యావరణానికి జరుగుతున్న హానివల్ల వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి పర్యా వరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అందుకోసం తమ సంస్థ పర్యావరణం పట్ల ప్రకతి పట్ల అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాతావరణంలో వేడి పెరగడం వల్ల దాని ప్రభావం జీవులపై పడుతుందని దానిని తగ్గించేందుకు మొక్కలు దోహదపడతాయని సూచించారు. ప్రతి ఒక్కరికి ఒక మొక్కను అందించేందుకు ఏర్పాటు చేసిన నర్సరీని తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ ప్రారంభించారు అక్కడికి విచ్చేసిన మహిళలకు అతిథులకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు స్వయంగా తయారు చేసిన రకరకాల వంటకాలతో కూడిన ఫుడ్డు స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదర్శ మాక్స్ సొసైటీ ఇంచార్జ్ సిస్టర్ ఏసు మరియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ప్రకతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి, అడిషనల్ మేనేజర్ ఈవోపీఆర్డి పి శైలజ కుమారి, సెయింట్ ఆన్స్ సుపీరియర్ సిస్టర్ మౌళి థామస్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలేవి..?

- అధ్వానంగా పారిశుధ్యం
- డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడంతో దోమల వృద్ధి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

నగరంలో హైరిస్క్ దోమల కారణంగా జ్వర బాధితుల సంఖ్య ఇప్పుడిప్పుడే ఆస్పత్రుల్లో బహిర్గతమవుతోందని, నివారించకపోతే ప్రమాదమని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా తదితర జ్వరాలు విజంభించే అవకాశముందని, నగరంలో దోమలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇంట్లో, వీధిల్లో, ఆరు బయట ఎక్కడ పడితే అక్కడ దోమలు రయ్ రయ్ మంటున్నాయి. మునిసిపల్ డివిజన్లలో ఫ్యాగింగ్ చేసినట్లు ఎక్కడా కనిపించడం లేదని, పారిశుధ్యం మెరుగు పరిచినట్లు కూడా ఏమీ అనిపించటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జనం నానా అవస్థలు పడుతున్నా అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడంపై జనం మండి పడుతున్నారు. జనం ఇప్పటికే ఆస్పత్రుల పాలవుతున్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాపించే అవకాశముందని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దోమల నియంత్రణ చర్యల్ని అధికారులు గాలి కొదిలేశారని, సకాలంలో పన్నులు కట్టించుకునే అధికారులు సమస్యపై మాత్రం స్పందించడం లేదని జనం మొత్తుకుంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇళ్లల్లోకి వస్తున్న దోమలు తమ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయంటూ నగర వాసులు వాపోతున్నారు. ఏడీఎస్, క్యూలెక్స్ వంటి దోమల ఉత్పత్తి పెరుగుదలే జ్వరాలకు కారణమని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మురుగు కాల్వలు, నాలాల్లో పూడిక తీయక పోవడంతో దోమలు విపరీతంగా వద్ధి చెందుతున్నాయి. రోగాలు సైతం అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. నగరంలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్, ఫాగింగ్ వంటి చర్యలు క్షేత్ర స్థాయిలో ఎక్కడా కనిపించడం లేదు.

పారిశుధ్యం అస్తవ్యస్తం : నగరంలో మొత్తం 50 డివిజన్లు ఉన్నాయి. చాలా చోట్ల డ్రైనేజీలు సరిగా లేవు. ఉన్నచోట్ల పూడిక తీత, మరమ్మతులు సమయంలో పూర్తి కాలేదు. దీంతో మురుగు నీరు రోడ్లపైనే ఏరులై పారుతుండటంతో దోమలు వద్ధి చెంది, కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయి. ఫీల్డ్ విజిట్ చేసి, యాక్షన్ తీసుకోవాల్సిన ఆఫీసర్లు నిర్లక్ష్యం కారణంగా ఫాగింగ్ చర్యలు కుంటు పడుతున్నాయి. కౌన్సిల్ మీటింగులో ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఒకటి రెండు రోజులు అక్కడక్కడా ఫోగింగ్ చేసి తర్వాత పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ఫాగింగ్ చేయాలని డిమాండ్ : మున్సిపల్ పబ్లిక్ హెల్త్ విభాగంలో ఫాగింగ్ మెషీన్లు ఉండగా మరి కొన్ని కొత్తగా తెప్పించాల్సి ఉంది. మలేరియా సిబ్బందికి కొత్త హ్యాండ్ పంపులు కూడా కొనాల్సి ఉంది. వీటిని ప్రతి డివిజనుకు ఒకటి చొప్పున పంపిణీ చేయాలి. వర్షాకాలం మొదలు కనీసం ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయలేదని స్థానికులు అంటున్నారు.

ఏటా రూ 2 కోట్లు ఖర్చు : నగరంలో పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగంలో దోమల నియంత్రణ కోసం కెమికల్స్, యాంటీ మలేరియా ఆయిల్స్, ఫాగింగ్, మెషీన్లు, వాహనాలకు డీజిల్, పెట్రోల్? తదితర ఖర్చులు, వాహనాల డ్రైవర్లు, సిబ్బంది వేతనాల పేరున అధికారులు ఏటా రూ 2 కోట్లకు పైగానే ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయినా క్షేత్ర స్థాయిలో దోమల నియంత్రణ చర్యలు మచ్చుకైనా కనిపించడం లేదు. ఫాగింగ్ చేయకుండానే చేసినట్లు, ఆయిల్ బాల్స్? వేయకుండానే వేసినట్లు రికార్డులు సష్టించి నిధులు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. రోజూ ఫాగింగ్ చేస్తున్నామని ఆఫీసర్లు చెబుతుండగా క్షేత్రస్థాయిలో మాత్రం అసలు ఫాగింగ్? చేసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. అధికారులు ఇకనైనా నగర పరిధిలోని అన్ని డివిజన్లలో ఫాగింగ్? చేసేలా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు.

నివారించకపోతే ప్రమాదమే: చిన్న దోమ మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి ప్రాణాంతకమైన జ్వరాలని వ్యాప్తి చెందిస్తుంది. మనుషుల రక్తాన్ని పీల్చి వ్యాధుల బారిన పడకుండా దోమలు తరిమి కొట్టి జాగ్రత్తలు తీసుకుంటేనే అనారోగ్యం బారిన పడకుండా ఉండగలమని వైద్యులు సూచిస్తున్నారు.

అరికట్టేదెలా: దోమలు నీటిలో లార్వా, ప్యూపా దశలో పెరుగుతున్నపుడు నాశనం చేయడం సులువు. అవి ఇంటిలో నీటిని నిల్వ చేసే కుండీల్లో చిన్న చిన్న పురుగుల్లా కనిపిస్తుంటాయి. దోమ పిల్లలు (లార్వా) నిల్వ నీటిలో ఉన్నట్లయితే ఆ నీటిని మట్టి లేదా ఇసుకలో పారబోయాలి. ఇలా చేయడం వల్ల లార్వా, ప్యూపా దశల్లో ఉన్న వాటిని వందల సంఖ్యలో నాశనం చేయవచ్చు. నిలువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెడతాయి. ఒక దోమ వంద నుంచి 200 వరకు గుడ్లను పెడుతుంది. ఇవన్నీ కేవలం 8 నుంచి 10 రోజుల్లో దోమలుగా మారిపోతాయి. గుడ్డు నుంచి లార్వా, ప్యూపా, అడల్ట్ మస్కిటోగా రూపాంతరం చెందుతాయి.

దోమల దాడికి లక్షల్లో ఖర్చు: దోమలు ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా రక్తాన్ని పీల్చేస్తున్నాయి. దోమల దాడిని తట్టుకునేందుకు ప్రతి నెల నిత్యావసర సామగ్రి మాదిరిగానే లిక్విడ్స్, మస్కిటో రీఫిల్స్, కాయిల్స్, మస్కిటో ధూప్‌స్టిక్స్ వంటి వాటికి నెలకు రూ.100 నుంచి రూ.500 వరకు ఒక్కో కుటుంబం ఖర్చు చేస్తోంది. ఇవి కాకుండా దోమల బ్యాట్స్, దోమ తెరలు, యాంటీ మస్కిటోమెస్ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించక తప్పడం లేదు.

ఆడ దోమలే ప్రమాదకరం: మగ దోమలు చెట్ల రసాలను పీల్చి బతుకుతాయి. ఆడ దోమలు మాత్రం సంతానాభివద్ధిలో భాగంగా గుడ్లు పెట్టడానికి మనిషి రక్తాన్ని పీల్చుతుంటాయి. ఈ క్రమంలో వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని కుట్టిన దోమ ఆ వ్యక్తి రక్తాన్ని పీల్చినపుడు రక్తంతో పాటు వ్యాధి కారకమైన పారాసైట్ దోమ లాలాజల గ్రంధుల్లోకి చేరుతుంది. అక్కడ పారాసైట్‌లో కొన్ని మార్పులు జరుగుతాయి. మరో ఆరోగ్యవంతమైన వ్యక్తిని అదే దోమ కుట్టినపుడు దాని లాలాజలంతో పాటు పారసైట్ ఆ వ్యక్తి రక్తంలో చేరి వ్యాధులకు కారణమవుతుంది.


ఇళ్లమధ్యనే మురికినీరు నిల్వ ఉన్న దృశ్యం

గన్నవరం రాజకీయం.. ఎప్పుడూ హాటే...

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత చైతన్యం కలిగిన నియోజకవర్గాల్లో గన్నవరం ముందుంది. ఈసారి రాజకీయం కాక రేపుతోంది. ముఖ్యంగా అధికార వైసీపీతో పాటు విపక్ష టీడీపీకి కూడా ఈసారి రాజకీయం అంతుబట్టడం లేదు. టీడీపీ రాజకీయం ఇప్పుడు రోజుకో మలుపు తిరుగుతూ కొత్త అభ్యర్థుల్ని ఎంచుకునే దాకా పార్టీని తీసుకెళుతోంది. దీంతో త్వరలో ఊహించని మార్పులు చోటు చేసుకునేలా ఉన్నాయి.

గన్నవరం రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే అవి సామాజిక వర్గాల పరంగా కాకుండా పార్టీ పరంగానే కావడం విశేషం. గత ఎన్నికల్లో రాష్టమంతా వైసీపీ గాలి విచినా ఇక్కడ మాత్రం టిడిపి నుంచి ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీ విజయం సాధించారు. ఆ తర్వాత రాజకీయం మరిన్ని మార్పులకు లోనైంది. ఎమ్మెల్యే వంశీ వైసిపి తీర్థం పుచ్చుకోవడంతో ఇక్కడ పోటీ చేసి ఓడిన యార్లగడ్డ వెంకట్రావు దుకాణం సర్దుకుని వెళ్లిపోవాల్సి వచ్చింది. పార్టీలో క్రియాశీలకంగా ఉండి గతంలో పోటీ చేసి ఓడిన డాక్టర్ దుట్టా రామచంద్రరావు కూడా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రారంభంలో వంశీతో కలిసి పని చేస్తామని చెప్పిన ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో వంశీకి తాను పనిచేయను అని తెగేసి చెప్పడంతో రాజకీయం మరింత వేడెక్కింది. మరోవైపు నియోజకవర్గం వదిలి వెళ్లిన యార్లగడ్డ వెంకట్రావు ఫంక్షన్ల పేరుతో అప్పుడప్పుడు నియోజకవర్గంలో తళుక్కున మెరిసి వంశీ పై పలు కామెంట్లు చేస్తూ రాజకీయాలను మరింత వేడెక్కి స్తున్నారు. అయితే వైసీపీ టిక్కెట్టుపై వంశీ పోటీ చేయడం ఖాయం అనేది తేటతెల్లమైంది. వైసీపీ రాజకీయంలో గ్రూపులో ఉండటంతో అంతర్గత యుద్ధం సాగుతోంది. స్థానిక ఎన్నికల్ని ఏకపక్షంగా గెల్చుకున్న వైసీపీ.. ఎమ్మెల్యే సిటు విషయంలో గ్రూపుల పోటును ఎదుర్కోక తప్పదనే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

టీడీపీ ఇంచార్జ్ యార్లగడ్డ ఎక్కడ?

గన్నవరం ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిడిపిలో పేరున్న వ్యక్తులు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇటీవల యార్లగడ్డ వెంకట్రావు తారాజువ్వల టిడిపిలోకి దూసుకు వచ్చారు. నారా లోకేష్ పాదయాత్రలో హడావుడి చేసి ఆ తర్వాత కనిపించడం మానేశారు. నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీని జనంలోకి తీసుకువెళ్లేందుకు నానా తంటాలు పడ్డక తప్పదని అంటున్నారు . అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి ఎంతవరకు సహకరిస్తుందో చూడాలి . పార్టీ అధ్యక్షులు చంద్రబాబు కొత్తగా ఎవరు వెళ్ళినా గన్నవరం వెళ్ళమని చెబుతుంటే వారంతా మా వల్ల కాదని పారిపోతున్న పరిస్థితి ఉన్నది. బచ్చుల అర్జునుడు ఆరోగ్యం బాగున్నప్పుడు తానే అభ్యర్థిని, గన్నవరం నుంచి పోటీ చేస్తానని గంటాపథంగా చెప్పారు.అయితే అర్జునుడు గన్నవరంలో వంశీని తట్టుకోలేడని, అతని మార్చి ఆర్థికంగా బలవంతమైన వ్యక్తిని రంగంలోకి దింపాలని పార్టీలో చాలామంది సీనియర్ నాయకులు చెప్తున్నారు. ఇదే విషయాన్ని చంద్రబాబు దష్టికి తీసుకు వెళ్లారు. వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిన యార్లగడ్డ వెంకట్రావు అయితే తాజాగా పరిస్దితులు టీడీపీకి అనుకూలంగా మారతాయానే మాట వినిపిస్తుంది. ముఖ్యంగా టీడీపీ ఇన్చార్జి అర్జునుడు పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకుపోవడంలో సక్సెస్ కాలేదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. దీనికి తోడు స్థానికంగా ఉన్న మండల స్థాయి నాయకులకు ఆయనకు మధ్య కుమ్ములాటలతో వచ్చే ఎన్నికల్లో గన్నవరం నుంచి కొత్త అభ్యర్థిని రంగంలో పెట్టాలని అధిష్టానం ఆలోచిస్తోంది. అర్జునుడు చనిపోవడంతో ఆ స్థానంలో గద్దె రామ్మోహన్, దేవినేని ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు మరికొందరు పేర్లను తెరపైకి తెచ్చింది.ఇప్పుడు తాజాగా రాజకీయాల్లో వైసీపీని టార్గెట్ చేసి ముందుకు దూసుకుపోతున్న నేత కోసం అన్వేషించారు. ఎవరు రాకపోవడంతో వెంకట్రావు ను గన్నవరం నుంచి ప్రకటించింది.

వైద్యఖర్చులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజసేవలో వాసక్లబ్ ఇంటర్నేషనల్ ముందజంలో ఉంటుందని క్లబ్ పాస్ట్ ఇంటర్నే షనల్ ప్రసిడెంట్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. స్థానిక కాకర్ల కన్వెన్షన్లో క్లబ్ రీజియన్ చైర్పర్సన్ నూకల సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వాస వీ జిల్లా వి203ఏ, 8వ రీజియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివిరించారు. రీజియన్ చైర్ పర్సన్ గా సాంబ శివరావు చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినం దించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ఆర్యవైశ్యుడు చిట్టూరి లోకేశ్వర రావుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఆర్థిక సాయం సాంబశివరావు అందజేశారు. ఈసమావేశంలో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ పాలకుర్తి గాయత్రి, క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాజే టి రామచంద్రరావు, ఆలపాటి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా జిల్లా స్థాయి చెస్ ర్యాంకింగ్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జూనియర్ చెస్ అకాడమి, ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ర్యాంకింగ్ చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 70 మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. పోటీలు అండర్ -6, అండర్ -8, అండర్ -10, అండర్ -12 విభాగాలలో బాల, బాలికలకు పోటీలు జరిగాయి. ఉదయం పోటీలను ప్రభుత్వ ఆస్పత్రి ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.రాజశేఖర్, ఫెడరల్ బ్యాంక్ గవర్నరుపేట శాఖ చీఫ్ మేనేజర్ సాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ ఆడటం వలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ చెస్ ఆడాలని కోరారు. ఈపోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారు అక్టోబరు 24వ తేదీన నగరంలో జరుగనున్న రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, మెడల్స్ అందచేశారు.



చెస్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఈపోటీలను అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. అక్బర్ పాషా, మందుల రాజీవ్ నిర్వహించారు.



సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మైలవరం చేరుకున్న సంఘర్షణ యాత్ర

ప్రజాశక్తి - మైలవరం : విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసేది ఎస్ఎఫ్ఐ అని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంఘర్షణ సైకిల్ యాత్ర మైలవరం చేరుకుంది. స్థానిక బిసి హాస్టల్ వద్ద ఆదివారం జండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యారంగం కుంటుపడుతుందన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్‌సి, ఎస్‌టి హాస్టల్స్‌లో సమస్యల వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రామకృష్ణ, రాజారెడ్డి, ఫ్రూట్స్ అండ్ హాకర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నాగయ్య పురస్కార విజేతలు వీరే

ప్రజాశక్తి - తిరువూరు : ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు ఎం. చిననాగయ్య స్మారక జాతీయ పురస్కా రానికి ఎంపికైన వారికి అక్టోబర్‌లో పురస్కా రాలని అందజే స్తామని నాగయ్య మెమోరియల్ ట్రస్ట్ ప్రతి నిధి ఎం.రాంప్రదీప్ ఆదివారం తెలిపారు. వ్యాసాల విభాగంలో పి.తిరుపతిరావు (రాజాం), ఎల్.ఆర్. వెంకటరమణ (అనంతపురం), కవిత్వం విభాగంలో సోంపాక సీత(భద్రాచలం), టి.నీలిమ (హైదరాబాద్), బి.జయరావు (నెల్లూరు), కథల విభాగంలో ఎన్.అనురాధ (విజయవాడ), ఎం.సుగుణరావు (విశాఖపట్నం), జె.సుబ్బారావు (నూజివీడు), బి.కళా గోపాల్ (నిజామాబాద్), జీవిత చరిత్రల విభాగంలో ఎస్.డి.వి.అజీజ్ (కర్నూలు)లు ఎంపికైనట్లు అయన తెలిపారు.


మందడపు చిననాగయ్య (ఫైల్)



ర్యాలీలో పాల్గొన్న కస్టమర్స్

నగరంలో చేతక్ గ్రీన్ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేతక్ విజయవాడలో చేతక్‌ని ఆవిష్కరించి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం చేతక్ గ్రీన్ రైడ్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, చేతక్ కస్టమర్స్, షోరూం టీమ్ సభులు తదితరులు పాల్గొన్నారు. చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ కస్టమర్స్‌తో ర్యాలీగా ఎంజి రోడ్ నుండి వెటర్నరీ కాలనీ వద్దకు చేరుకొని 20 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబిలీ హరిత టీమ్ సత్యనారాయణ వారి బందం కూడా పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

అత్యాధునిక వైద్యసేవలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి ఆస్పత్రిలో అత్యాధునిక క్యాత్ ల్యాబ్, మల్టీ స్లైస్ సి.టి.స్కాన్ సర్వీసులు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతంలో కూడా గుండెపోటుకు అత్యవసర చికిత్స అందుబాటులోనికి తీసుకురావాలనే సంకల్పంతో కోట్ల ఖరీదు చేసే నిర్ధారణ యంత్రం క్యాత్ ల్యాబ్‌ను తిరువూరులో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆస్టర్ రమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా తిరువూరు మారుమూల ప్రాంత ప్రజలు గుండెపోటు వచ్చినప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్ళే అవకాశం లేకుండా ఇదే ఆస్పత్రిలో సకాలంలో చికిత్స చేయటం జరుగుతుంది. ఎయిమ్స్, న్యూఢిల్లీలోని కార్డియాలజీ డిఎం, సూపర్ స్పెషాలిటీ పట్టా పొందిన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ మనోహర్‌తో పాటు క్లినికల్ కార్డియాలజిస్టులు సాదిఖ్, ఖలీఖ్ ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో గుండె వైద్య సేవలందిస్తారని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. యాంజియోగ్రామ్ దశలవారీగా యాంజియోప్లాస్టీ, గుండె రంధ్రాలకు డివైజ్ చికిత్సలు, పేస్ మేకర్, గుండె బైపాస్ వంటి అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలను అందిస్తామని, సూపర్ స్పెషాలిటీ వైద్య సర్వీసులైన చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు, మెదడు, నరములుఫిట్స్ వైద్య నిపుణులు, జీర్ణకోశ వైద్య నిపుణులు, ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని వెల్లడించారు చేశారు. ఈఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు మల్టీ


అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందిస్తున వైద్యులు

స్లైస్ సిటిస్కాన్ మెషీన్ కూడా అందుబాటులోనికి తీసుకువచ్చామని, బ్రెయిన్ యాంజియో, క్యాన్సర్ డిటెక్షన్, న్యూరో, ఆర్థో, యాక్సిడెంట్స్, ట్రామా రోగులకు అత్యవసర సమయంలో చికిత్సలు అందించనున్నట్లు చైర్మన్ కోనేరు వెంకటకష్ణన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండె జబ్బుల వైద్య నిపుణురాలు స్నిగ్ధ, అమరావతి ఆసుపత్రి డైరెక్టర్ శావల దేవదత్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నెక్కలపు కష్ణ చైతన్య, గ్రూప్ బిజినెస్ హెడ్ డాక్టర్ వై.కార్తీక్ చౌదరి, డాక్టర్లు శావల రత్నాకర్, కోనేరు కావ్య, కోనేరు సాయినిఖిల్తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో అందని ట్యాబ్‌లు

ప్రజాశక్తి - నందిగామ : ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు సద్వినియోగంపై పర్యవేక్షణ కొరవడింది. విద్యార్థులు పాఠ్యాంశాలను ఇంటి వద్దనే వీక్షించి అవగాహన పెంచుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేసింది. బడులలో ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు ఇవ్వాల్సి ఉండగా, పలు మండలాల్లో నేటికీ ట్యాబ్‌లు అందలేదు. పిల్లలకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల వల్ల ప్రయోజనం ఎంతో ఉంటుంది. కొన్ని చోట్ల ట్యాబ్‌లు మరమ్మత్తులకు గురౌతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు 14,031 మంది విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ఉన్న శాంసంగ్ కంపెనీ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నిపుణులు బోధించిన గణితం, సైన్స్, సోషల్ పాఠ్యాంశాలు వీక్షించే అవకాశం ఉంది. తెలుగు, హిందీ, ఆంగ్ల సబ్జెక్టులు లేవు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధించిన పాఠ్యాంశాలు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునే వీలు ఉన్నప్పటికీ ఎక్కువ శాతం ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు లేక ఆ పక్రియ మొక్కుబడిగా సాగుతుంది.

జిల్లాలో 1920 మంది ఉపాధ్యాయులకు ఇప్పటికి ట్యాబ్‌లు ఇచ్చామని అధికారులు చెప్పుతున్నా క్షేత్ర స్థాయిలో అందటం లేదు. నందిగామ, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, విసన్నపేట, ఎ.కొండూరు తదితర మండలాల్లో ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందలేదు. ఎంఆర్‌పి కార్యాలయాలకు పంపామని


ట్యాబ్‌లు వినియోగిస్తున్న విద్యార్థులు

చెప్పుతున్నా పంపిణిలో ఆలస్యం జరుగుతుంది. విద్యార్థులకు ఇంటర్ నెట్ సౌకర్యం లేకున్నా ఆఫ్‌లైన్‌లో ట్యాబ్‌లద్వారా పాఠలు వీక్షించవచ్చు. ఆయా పాఠ్యాంశాలతో మెమరీ కార్డులను ట్యాబ్‌ల్లో అమర్చారు. ఇందులో విద్యార్థులకు 50 ప్రశ్నలకు నమునాలు పరీక్షలు ఉంటాయి. బొమ్మలు, ఆడియాలు, వీడియోలు, త్రీడి యానిమేషన్ చిత్రాలతో పాఠ్యాంశాలు రూపొందిం చారు. ట్యాబ్‌ల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే విజయవాడ పడమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మరమ్మత్తులుచేసేలా అదికారులు చర్యలు తీసుకున్నారు.



ర్యాలీలో పాల్గొంటున్న ఎన్‌సిసి విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణకు ఎన్‌సిసి విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మేరిస్ స్టెల్లా కళాశాల ఎన్‌సిసి 8వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నగరంలో పర్యావరణ పరిరక్షణ పేరుతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల నుండి ప్రారంభమై రమేష్ హాస్పటల్ జంక్షన్ వరకు జరిగింది. ఈసందర్భంగా స్టెల్లా కళాశాల ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ స్వప్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుం డాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు యుగంధర్, ప్రజాపతి, వెంకట రమణ, సునిల్ రాణా ఎన్‌సిసి క్యాడెట్‌లు పాల్గొన్నారు.


వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట చేస్తున్న దశ్యం

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని పోక్కునూరు గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావును ఆలయ పండితులు తీర్థప్రసాదాలు వేదమంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గాయత్రి బ్రాహ్మణ సంఘం, కొమరగిరి ట్రస్ట్, పిన్నమనేని సిద్ధార్థ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం ఈ నెల 12 వ తేదిన ఏర్పాటు చేయటం జరిగిం దని గాయత్రి బ్రాహ్మణ సం ఘం ప్రతినిధులు ఆది వారం తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం పట్టణం లోని గాయత్రి నగర్ అయ్యప్ప స్వామి గుడి వెనక బజారులో గల శ్రీ గాయత్రి కళ్యాణ మండపం నందు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, ఆపరేషన్ అవసరం అయిన వారికి అదే రోజు సాయంత్రం ప్రత్యేక బస్సులో తీసుకొని వెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి పంపించటం జరుగుతుందని, పరీక్షలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డు తో హాజరు కావాలని తెలిపారు.